శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## జొన్నవాడలో శ్రావణ శుక్రవారం పూజలు



**బుచ్చి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** శ్రావణమాసం పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెం మండలం జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు అమ్మవారిని సుగంధద్రవ్యాలతో పంచామృతాలతో శా స్త్రోక్తంగా అభిషేకాలు నిర్వహించారు. సాయింత్రం అమ్మవారికి కుంకుమార్చన చేశారు. సామూహిక కుంకుమార్చన అనంతరం భక్తులు అమ్మవారి పల్లకీసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు పరిశీలించారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు



**కోవూరు , సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** కోవూరులోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం ఏసీబీ అధికారులు ఆకస్మికంగా దాడులు చేశారు. ఈ సందర్భంగా బి. శివకుమార్ అనే వ్యక్తి తన డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం 30 వేలు అదనంగా కావాలని అడగడంతో అతను ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం ఏసీబీ డీఎస్పీ జీఆర్ మోహన్ ఆధ్వర్యంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దాడులు చేపట్టారు. విషయం తెలుసుకున్న తాలూకా కార్యాలయ ప్రాంగణంలోని అన్ని శాఖల అధికారుల్లో ఆందోళన బయలుదేరింది. దీంతో ఈ కార్యాలయ ప్రాంగణమంతా పూర్తిగా నిర్మానుష్యంగా మారింది. ఎప్పుడూ రద్దీగా ఉండే ఈ కార్యాలయ ప్రాంగణాలు ఏసీబీ దాడులతో నిర్మానుష్యంగా మారాయి.

## రేషన్‌షాపుపై విజిలెన్స్ దాడులు.. 6ఏ కేసు నమోదు



**కోవూరు , సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** కోవూరులోని ఇనమడుగు సెంటర్‌లో ఉన్న రేషన్‌షాపు నెంబర్ 9పై శుక్రవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఐవోపీ వీ సుధాకర్‌రెడ్డి, విజిలెన్స్ తహసీల్దారు జేఎస్ కృష్ణప్రసాద్‌లు ఆకస్మికంగా దాడులు చేశారు. ఈసందర్భంగా ఈ షాపులో 2,601 కిలోల బియ్యం తక్కువగా ఉండడంతో డీలర్ సునీల్‌కుమార్‌పై 6ఏ కేసు నమోదుచేశారు. వీటి విలువ 3,82,200 ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ఈ దాడులో కోవూరు డీటీ బాలకోటమ్మ, తదితరులున్నారు.

## కోనలో వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం

**పెంలచకోన(రాపూరు), సెప్టంబరు01ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశి లక్ష్మీనరసింహ స్వామివారి పట్టమహిషి శ్రీ ఆధిలక్ష్మీ అమ్మవారి సన్నిదిలో శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేకంగా అభిషేకం, పూలాంగి సేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయ అర్చక స్వాములు, వేదపండితుల వేదమంత్రోచ్ఛరణల మద్య భక్తి శ్రద్దలతో సామూమిక వరలక్ష్మీ వ్రతం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వ్రతానికి పెద్ద ఎత్తున మహిళా భక్తులు హాజరై వ్రతం ఆచరించారు. ఈ వ్రతానికి ఉభయకర్తలుగా ఆలయాల ముఖ్య అర్చకులు పి. మధుసూధన్ రావు స్వామి, వారి ధర్మపత్ని శ్రీమతి సువర్ణలక్ష్మీలు వ్యవహరించారు.

## సంగమేశ్వరుని సన్నిధిలో సామూహిక కుంకుమార్చన



**సంగం సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని సంగమేశ్వరని సన్నిదిలో మహిళలు సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీకామాక్షిదేవి సమేతుడైన సంగమేశ్వరుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు అర్చకులు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతర మహిళలు పెద్దఎత్తున తరలి వెళ్లి కుంకుమను పెన్నానదిలో నిమజ్జనం చేశారు.

## పాఠశాలల విద్య ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్‌ను కలిసిన ఎమ్మెల్సీ



**నెల్లూరు, సెప్టెంబరు1 ప్రభాతవార్త-విద్య** రాష్ట్ర పాఠశాలల విద్య ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్‌ను శుక్రవారం విజయవాడలోని ఆయన కార్యాలయంలో తూరు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర వ్రతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మర్యాధపూర్వంగా కలుసుకున్నారు. ఈనెల 9న నిర్వహించ తలపెట్టిన సదస్సులో ప్రవీణ్ ప్రకాష్‌ను ముఖ్యఅతిధిగా పాల్గొనాలని ఎమ్మెల్సీ ఆహ్వానించారు. ప్రభుత్వ పాఠశాలల్లో బైజూస్ ఎడ్యుకేషన్, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధికరణ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం ,టోఫెల్ పరీక్షల నిర్వహణ, నాడునేడు ద్వారా విద్యలో ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పు తదితర అంశాలపై ఈ సదస్సు నిర్వహించనున్నామని ఆయన తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి ఆయనను శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సచ్చివాలయ ఉద్యోగుల సంఘం నాయకులు , ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో 4న జగనన్నకు చెబుదాం కార్యక్రమం

**నెల్లూరు అర్భన్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త** ఈనెల 4వ తేదీ సోమవారం ఆత్మకూరులో జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ తెలిపారు. ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఉదయం 10.30గంటల నుండి తానే స్వయంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తానని, ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలు ఆర్డీఓ కార్యాలయానికి వచ్చి ఇవ్వవచ్చని తెలిపారు. సంబంధిత డివిజన్ స్థాయి అధికారులు అందరూ స్పందనకు హాజరు కావాలని కోరారు. ఆత్మకూరు డివిజన్‌లోని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ఎం.హరినారాయణన్ తెలిపారు. నెల్లూరు కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో సోమవరాం జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ జగనన్నకు చెబుదాం(స్పందన)లో జిల్లా అధికారులతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా పాలన



**నెల్లూరు అర్భన్, సెప్టెంబరు 1,ప్రభాతవార్త** రాష్ట్రంలోని రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతాంగానికి అవసరమైన అన్ని సేవలు అందిస్తూ, రైతుల సంక్షేమమే ద్యేయంగా, రైతుల అబివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్ రైతు భరోసా పథకం ద్వారా రాష్ట్రంలోని పంట సాగు దారు హక్కు పత్రాలు(సీసీఆర్సీలు) పొందిన వారిలో అర్హులైన 1,46,324 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన కౌలు రైతులు, దేవాదాయ భూముల సాగుదారులకుతొలి విడత రూ.7500 చొప్పున వరుసగా ఐదు విడతలు వైఎస్సార్ రైతు రోసా సాయంగా రూ.109.74 కోట్లు, పంట నష్టపోయిన 11,373 మంది రైతులకు ఇన్పుట్ సబ్సిడీగా రూ.11.01 కోట్లు మొత్తం రూ.120.75 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలకు జమ చేసే బృహత్తర కార్యక్రమాన్ని శుక్రవారం తడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖా మాత్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండిఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ వైఎస్సార్ రైతు భరోసా పీఎం కిసాన్ పథకాన్ని 2019 అక్టోబరు నెలలో ప్రారంభించుకొని ఈ పథకాన్ని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో సమర్థవంతంగా నిర్వహించుకొంటూ పెట్టుబడి సాయం కింద సంవత్సరానికి 13,500 రూపాయలు వంతున అందజేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా కౌలు రైతులకు సంబంధించి పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం భరిస్తూ పెట్టుబడి సాయం కింద ఈ సంవత్సరం 1,46,324 ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన కౌలు రైతులు, దేవాదాయ భూముల సాగుదారులకు తొలవిడత రూ.7500 చొప్పున వరుసగా ఐదవ విడత వైఎస్సార్ రైతు భరోసా సాయంగా రూ.109.74 కోట్ల ఆర్థిక సహాయాన్ని ఈ రోజు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని, అదే విధంగా ఏ పంట సీజన్లో అయితే పంట నష్టపోతారో అదే సీజన్లో రైతులకు నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా 2023 మే మాసం నుండి ఆగష్టు మాసం వరకు రాష్ట్ర వ్యాప్తంగా పంట నష్ట పోయిన 11,373 మంది రైతులకు ఇన్పుట్ సబ్సిడీగా రూ.11,01 కోట్లు మొత్తం రూ.120.75 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలకు జమ చేసే బృహత్తర కార్యక్రమాన్ని ఈ రోజు ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సాయం అందజేయడం, పంట నష్టపరిహారం చెల్లింపు కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయడం వలన నేడు రాష్ట్రంలో పంట దిగుబడి కూడా పెరగడంతో పాటు గిట్టుబాటు ధరలు లభిస్తూ రైతులు ఆనందంగా ఉన్నారని మంత్రి అన్నారు. రైతుల అభివృద్ధి, రైతు సంక్షేమం, రైతుల శ్రేయస్సు కొరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని మంత్రి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి సుధాకర్‌రాజు, జిల్లా ఉద్యాన శాఖాధికారి సుబ్బారెడ్డి, ఏపీఎంఐపీ పీడీ శ్రీనివాసులు, కౌలు రైతుల లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రైతు భరోసా పథకం కింద 1192 మంది కౌలు రైతులకు పెట్టుబడి సాయం కింద 89.40లక్షల రూపాయల మెగా చెక్కును, జిల్లాలో అకాల వర్షాల వలన నష్టపోయిన 9 మంది ఉద్యాన పంట రైతులకు 94 వేల రూపాయల మెగా చెక్కును జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డిలతో కలిసి లబ్దిదారులకు అందజేశారు.

# జి ప్లస్ త్రీ భవనాలు నెల రోజుల్లోపు లబ్ధిదారులకు అందజేస్తాం



**కందుకూరు, సెప్టెంబర్1, ప్రభాతవార్త** జి ప్లస్ త్రీ భవనాలను నెల రోజుల్లోపు ఆయా లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి తెలిపారు. రైతు బజారుకు ఎదురుగా ఉన్న కందుకూరు పురపాలక సంఘం వాణిజ్య సముదాయాన్ని ఆయన శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కందుకూరు పట్టణంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 46రూములు కట్టాల్సి ఉందని, ఇప్పటికీ 26రూములు కట్టడం జరిగిందని ఆయన తెలిపారు. త్వరలో లారీ స్టాండ్ వద్ద 18రూములు నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. వీటితోపాటు లింగయ్యనాయుడు పార్కు వద్ద అలాగే 60అడుగుల రోడ్డులో ఒకొక్క రూమ్ చొప్పున నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. త్యాగరాజు స్వామి గుడి వద్ద ఆక్రమణకు గురైన స్థలాన్ని మున్సిపల్ అధికారుల తిరిగి తీసుకున్నారని, ఈ విలువైన స్థలంలో రెండు షాపుల నిర్మాణం త్వరలో జరుగుతుందన్నారు. వీటి ద్వారా వచ్చే ఆదాయం పురపాలక సంఘ నిర్వహణకు సరిపోతుందని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. కందుకూరు మున్సిపాలిటీకి వైయస్ జగన్మోహన్‌రెడ్డి 26.50కోట్ల నిధులు ఇచ్చారని, ఇది ఆయన అభివర్ణించారు. ఈ నిధులతో 170పనులు పట్టణంలో చేపట్టినట్లు ఆయన చెప్పారు. ఈ నిధుల్లో ఇప్పటికే 10.80కోట్ల విలువైన పనులు పట్టణంలో పూర్తి చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. పట్టణంలో అంతర్గత పైపులైన్లు నిర్మాణం సురేష్‌రెడ్డి చికెన్ సెంటర్ వద్ద జరిగిందని, మారెమ్మ మిట్ట వద్ద కూడా త్వరలో అండర్ గ్రౌండ్ పైపులైన్ నిర్మాణం చేపడ తామని ఆయన వివరించారు. 85లక్షల రూపాయలతో ఆరు స్మశాన వాటికలను త్వరలో అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఈ పనులను 4,5రోజుల్లో టెండర్లు కూడా చేపడ తామని ఆయన వివరించారు. మున్సిపల్ కమిషనర్ మనోహర్, వైకాపా సీనియర్ నాయకులు, కాంట్రాక్టర్ తల్లపనేని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# విష్వక్సేన పూజతో బాలాలయ ప్రతిష్ట ప్రారంభం





**బుచ్చి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీకోదండరామాస్వామి వారి సన్నిధిలో బాలాలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు వేదపండితులు ఎంతో శా స్త్రోకత్తంగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 9.30 నిమిషాలకు విష్వక్సేనపూజతో, పుణ్యాహావచనం, యజమాన సంకల్పం వరుణం-యజమాన ఆశీర్వదాం, తీర్ద ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. సాయింత్రం 6 గంటలకు విష ్వకేశన ఆరాధనం, పుణ్యాహావచనం, మేధీనిపూజ, అంకుర్పారణం, వేదారంభం, మంగళహార తి తీర్ద ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దొడ్ల మురళీకృష్ణారెడ్డి దంపతులు పీటలు పై కూర్చున పూజా కార యక్రమాలు నిర్వహించారు.

## రాజరాజేశ్వరి అమ్మవారి సన్నిధిలో వైభవంగా శ్రావణ శుక్రవారం పూజలు





ఫోటోలు: నందా మాల్యాద్రి





## జనసేనాని జన్మదినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు



**నెల్లూరు,సెప్టెంబరు1 ప్రభాతవార్త-విద్య:**తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదినత్సోవాన్ని పురస్కరించుకుని పార్టీ పిఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పిలుపు మేరకు సేవాకార్యక్రమాలు చేపడతున్నామని జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గనుకుల కిషోర్ పేర్కొన్నారు. శుక్రవారం రూరల్ పరిధిలోని కందమూరు ఎస్సీ కాలనీ ఎంపిపి పాఠశాల నందు చదువుతున్న విద్యార్ధులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిల్స్,పలకలు, అట్టలు, బిస్కెట్స్, రబ్బర్స్ వంటివి పంపిణీ చేశారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతు పార్టీ పెద్దల ఆదేశానుసారం అధినేత జన్మదినోతవాన్ని ఆడంబరంగా కాకుండా సమాజానికి మేలు చేసే విదంగా నిర్వహించటం జరిగిందన్నారు. అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా అన్నదాన,వస్త్రదాన, రక్తదాన వంటి కార్యక్రమాలను నిర్వహించి జనసేన ఖ్యాతిని పెంచాలని కోరారు. అలాగే నేడు తాము పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనునా న్నమని స్పష్టంచేశారు. ఆకలితో ఉన్న వారికి అన్నం పెటడం అంటే పరమాతు ్మడిని సేవించినట్లేనని తెలిపారు. త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలు అందరూ సిద్ ్ధంగా ఉండాలని, తమ అధినేతను ముఖ్యమంత్రిని చేసుకోవడే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్ కోలా విజయలక్ష్మీ, జిల్లా కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్, నగర వీర మహిళలు రేణుక, రూరల్ వీర మహిళ రేవతి, నాయకులు మౌనేష్, కేశవ, కందమూరు నాయకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పెన్షన్లు మంజూరు



**వింజమూరు,సెప్టెంబర్1,ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోనూతనంగా మంజూరైన పెన్షన్లను సర్పంచ్ నల్లగొండ్ల సృజన , జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డిలు పెన్షన్లు పంపిణీ చేశారు. వింజమూరు సచివాలయం -1 పరిధిలో 22, 2సచివాలయం పరిధిలో 23, 3వ సచివాలయ పరిధిలో 32, సచివాలయం4 పరిధిలో 22, సచివాలయం-5పరిధిలో 34 పెన్షన్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా గణపం బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చెప్పిన మాట ప్రకారం తుచ తప్పకుండా పెన్షన్లను మంజూరు చేశారన్నారు. పెంచిన పెన్షన్‌ను కూడా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ మిడదాల జయలక్ష్మి, పంచాయతీ ఇఒ శ్రీనివాసులు, డిజిటల్ అసిస్టెంట్ ఒ.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బోరుకు మరమ్మత్తులు



**వింజమూరు,సెప్టెంబర్1,ప్రభాతవార్త:** వింజమూరు మండలం శంఖవరంలో అంకమ్మ అరుగువద్ద ఉన్న తాగునీటి బోరు మరమ్మత్తులకు గురికావడంతో సర్పంచ్ భోగిరెడ్డి మల్లీశ్వరి దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్ళారు. స్పందించిన సర్పంచ్ వెంటనే బోరుకు మరమ్మత్తులు చేయించారు. దాంతో తాగునీటి సమస్య పరిష్కారమైంది. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ తాటిబోయిన మాల్యాద్రి, కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 30వరకు పోషణ మహోత్సవ కార్యక్రమం



**వలేటివారిపాలెం సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** తల్లిబిడ్డల శ్రేయస్సు నిమిత్ ్తం ఈ నెల 30వ తేదీవరకు పౌష్టికాహార పోషణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సునీత తెలిపారు.ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆమె వివరించారు. శుకృవారం మండలంలోని అత్తంటివారిపాలెం సెంటర్-2 నందు ఏర్పాటుచేసిన తల్లుల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. లాంఛనంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏడు నెలల నుంచి మూడేళ్లలోపు పిల్లల తల్లులకు బలవర్దకాహారాన్ని వారి వారి ఇండ్లవద్దనే అందిస్తున్నట్లు తెలిపారు.తల్లిపాలతోపాటు,కాంప్లిమెంటరీ పీడింగ్ మరియు ఇతరత్రా అంశాల ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది రాధ, భారతి,మనోహర,రమ,లక్ష్మితోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాడవాడలా ఘనంగా వైఎస్ వర్ధంతి వేడుకలు



**వలేటివారిపాలెం సెప్టెంబరు 1 , ప్రభాతవార్త** : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వర్ధంతి వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని మండల వైసీపీ మీడియా అధికార ప్రతినిధి పరిటాల వీరాస్వామి వైసీపీ శ్రేణులకు సూచించారు.శుకృవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి పిలుపు మేరకు ప్రతిగ్రామంలో స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి ఘనంగా నివాళులు అర్పించనున్నట్లు తెలిపారు. ఇందులో బాగంగా ప్రతి గ్రామంలోని వైఎస్ విగ్రహారాధన చేపట్టాలని, ఆయన సేవలకు చిహ్నంగా పండ్లు, కాయలు స్వీట్లు పంచిపెట్టాలన్నారు. ఉదయం 8గంటలలోపు ఆయా గ్రామాల్లో వైసీపీ కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకొని మండల కేంద్రంలో నిర్వహించు సంస్కరణ సమావేశానికి ప్రతి కార్యకర్త హాజరుకావాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా జరిగే వర్ధంతి వేడుకలకు ఎంపీపీ మౌనిక, జెడ్పీటీసీ ఇంటూరి భారతితోపాటు పలువురు నాయకులు పాల్గొని వైఎస్ సేవలు గురించి స్మరించుకోనున్నట్లు వీరాస్వామి తెలిపారు.

## నూతన పింఛన్లు పంపిణీచేసిన అమరా



**కావలి,రూరల్,సెప్టంబర్1,ప్రభాతవార్త:** కావలి మున్సిపాలిటి పరదిలోని 33వ వార్డులో శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అదేశాలతో 33వ వార్డు ఇన్‌చార్జ్ అమరా వేదగిరి సుబ్బరాయుడుగుప్తా ఆద్వర్యంలో శుక్రవారం నూతన పెన్సన్‌లు పంపిణిచేశారు.ఈసందర్భంగ పెన్షన్‌లు స్వీకరించిన లబ్దిదారులు ఎం.ఎల్.ఎప్రతాప్‌కుమార్‌రెడ్డి,అమరకు కృతజ్జతలు తెలిపారు.ఈకార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ పెసల వెంకటేశ్వర్లు,సిబ్బంది,వాలంటీర్లు,గృహసారధులు,వార్డు వై.సి.పినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హాస్పటల్‌లో పేషింట్ కి పెన్షన్ అందిస్తున్న వాలింటరీ




**బుచ్చి సెప్టెంబర్ 1ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని దామరమడుగు సచివాలయం -2 పరిధిలో వాలింటరీ యన్.భువనశ్రీ తన పరిధిలో ఉన్న కరకంబాకం శ్రీనయ్య గొంతు క్యాన్సర్‌తో బాదపడుతు నెల్లూరు క్యాన్సర్ హాస్పటల్‌లో ఉన్నారు. విషయం తెలుసుకున్న వాలింటరీ భువన హాస్పటల్‌కి వెళ్లి పెన్షన్ అందించింది.2,750 రూపాయాలు నగదు ఇచ్చి ఆయనకు మనో ధైర్యం చెప్పిరావడంతో వాలింటరీ వ్యవస్థను పలువురు అభినందిస్తున్నారు.

## మాదకద్రవ్యాల నిరోధంపై విద్యార్ధులకు అవగాహన




**బుచ్చి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెంలోని డిఎల్‌ఎన్‌ఆర్ గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో మాదద్రవ్యాల నిరోదంపై అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు.ఈ కార్య క్రమంలో నెల్లూరు ఎన్ పోర్స్‌మెంట్ సూపరిండెంటు ఎస్ .రవికుమార్,ఎంఇఒ దిలీప్‌కుమార్, డాక్టర్ అహ్మద్, సిఐ రామారావు,డిఎల్‌ఎన్‌ఆర్ కళాశాల ప్రిన్సిపల్ క్రిష్ట ప్రసాద్,బుచ్చిరెడ్డిపాళెం సెబ్ సిఐ జి సూర్యనారాయణ పాల్గొని విద్యార్ధులకు మాదక ద్రవ్యాల నిరోధంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్ధులు మాదకద్రవాల జోలికి వెలితే వారి జీవితాలు నాశినమైపోతాయని హెచ్చరించారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని వారు సూచించారు. మాదకద్రవ్యాల నిరోధంపై టోల్‌ఫ్రీ నంబర్ 14500 గురించి తెలియజేశారు. యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా సమాజంలో చైతన్యం కలిగించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గోన్నారు.

## 32వ వార్డులో గడప,గడపకు మనప్రభుత్వం



**కావలి,రూరల్,సెప్టంబర్1,ప్రభాతవార్త:**కావలి మున్సిపాలిటి పరిధిలోని 32వ వార్డులో శుక్రవారం గడప,గడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈకర్యా క్రమానికి కావలి ఎం.ఎల్.ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు.వార్డు ప్రజలు హారతులుపట్టి దుశ్సలువాలు,పూలమాలలతో ఎం.ఎల్.ఎను ఘనంగసత్కరించారు.ఎం.ఎల్.ఎ ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రతి ఇంటికివెళ్ళి లబ్దిదారులకు అందజేసిన సంక్షేమ పదకాలకు సంబందించిన కరపత్రాలను పంపిణీచేసి ఇంకాఏమైన సమస్యలువుంటే తమదృష్టికి తీసుకురావాలని కోరారు.ఈసంరద్బంగ ఆయన మాట్లాడుతు ప్రజల సమస్యలను తెలుసుకునేందుకే ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని అన్నారు. మీసమస్యలను తీర్చేందుకే మీవద్దకు వచ్చామన్నారు.మీరు చూపిస్తున్న ఆప్యాయత అనురాగాలు చూస్తుంటే తిరిగి ముఖ్యమంత్రిగ జగన్‌మోహన్‌రెడ్డి అవడం ఖాయమని తెలిపారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కిరణ్,వార్డు ఇన్‌చార్జ్ కొండల్‌రావు,లక్ష్మణ్‌రావువై.సి.పి నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి,కనపర్తి రాజశేఖర్, కనమర్లపూడి వెంకటనారాయణ,గందం ప్రసాన్నాంజనేయులు,కుందుర్తి శ్రీనివాసులు,కుందుర్తి కామయ్య, దామిశెట్టి సుధీర్‌నాయుడు,నాగేశ్వరమ్మ,వై.సి.పి నాయకుల కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆసీఫ్ తల్లి బౌతిక కాయానకి నివాళులర్పించిన మాలేపాటి



**కావలి,రూరల్,సెప్టంబర్1,ప్రభాతవార్త:**కావలి మున్సిపాలిటి పరిధిలోని 10వార్డు తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు అహమద్ ఆసీఫ్ తల్లి శుక్రవారం మృతిచెందారు.విషయం తెలుసుకున్న కావలి నియోజకవర్గ టి.డి.పి ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు వారి నివాసానికివెళ్ళి ఆమె బౌతికకాయాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు.వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుబూతిని తెలిపారు.ఈకార్యక్రమంలో కావలి రూరల్‌మండంల టి.డి.పి అధ్యక్షుడు ఆవుల రామకృష్ణ,రాష్ట్ర ఎస్.సిసెల్ అదికార ప్రతినిధి ఆత్మకూరు నాగరాజు,రాష్ట్ర మైనారిటిసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ మస్తాన్,పట్టణ మైనారిటి అధ్యక్షుడు అబ్దుల్ రహీమ్,నాయకులుమేడికొండ సుకుమార్,కిరణ్‌కుమార్,వాసిబ్ తదితరులు పాల్గొన్నారు.

## రాపూరు పంచాయితీ ఆధ్యక్షునిగా ఏదోటి కోటేశ్వర రావు



**రాపూరు.సెప్టంబరు01ప్రభాతవార్త:** మండల కేంద్రమైన రాపూరు పంచాయితీ తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షునిగా ఏందోటి కోటేశ్వర రావును శుక్రవారం నియమించారు. తిరుపతి పార్లమెంట్ ఆధ్యక్షుడు నరసింహ యాదవ్ గారి ఆదేశాల మేరకు వెంకటగిరి నియోజకవర్గ ఇంచార్జీ కురుగోండ్ల రామకృష్ణ ఈ మేరకు ఆదేశాలు జారీ చేసి కోటేశ్వర రావును ఆధ్యక్షునిగా నియమించినట్లు టిడిపి నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. తనపై నమ్మకంతో తనకు రాపూరు పంచాయితీ ఆధ్యక్షుని పదవిని ఇచ్చిన మాజీ ఏమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణకు ఈ సందర్బంగా కోటేశ్వర రావు ధన్యవాదాలు తెలిపారు.

## శానాయపాళెంలో మేరా మాటి..మేరా దేశ్



**శానాయపాళెం(రాపూరు),సెప్టంబరు01ప్రభాతవార్త:** రాపూరు మండలంలోని శానాయపాళెం గ్రామంలో శుక్రవారం వెంకటగిరి నియోజకవర్గం బారతీయ జనతాపార్టీ ఇన్‌చార్జ్ ఎస్.ఎస్.ఆర్. నాయుడు ఆధ్వర్యంలో మేరా మాటి..మేరా ధేశ్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులోబాగంగా ఎస్.ఎస్.ఆర్.నాయుడు మాట్లాడుతూ అఖిల భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు ఏక్ భారత్..శ్రేష్టభారత్ అనే విశ్వాసంతో అందరమూ కలసి ఆందరి కోసం పనిచేయాలన్న భావనతో గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమొడిఅమృత మహోత్సవంలో భాగంగా మేరా మాటి..మేరా దేశ్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. తదుపరి ప్రతి ఇంటినుండి కోంత మట్టిని సేకరించారు. అనంతరం గ్రామంలోని ఇళ్లలో తైవా్ జామ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలోరాపూరు మండల బిజేపి ఆధ్యక్షుడు దూడల పెంచలయ్య, నాయకులు తిక్కమనేని వెంకటరత్నం నాయుడు,పలువురు బూత్ కమిటీ సభ్యులు వున్నారు.

## మినగల్లు గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ది చేస్తాం



**బుచ్చి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** వైసిపి నాలుగు సంవత్సరాల 4 నెలలు గ్రామాలలో అభివృద్ధి శూన్యమని కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి విమర్శించారు.ప్రతి అడుగు ప్రజలకోసం కార్యక్రమంలో భాగంగా మినగల్లు గ్రామంలో పర్యటించిన సందర్బంగా ఆయన మాట్లాడుతు ఎక్కడికి వెళ్లిన ప్రజలు సమస్యలు చెబుతున్నారని అన్నారు. పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఉన్న సమయంలో జరిగిన అభివృద్ధి తప్ప ఈ ప్రభుత్వం హయాంలో ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఏమి చేయలేదని విమర్శించారు.2018లో జొన్నవాడ నుండి మినగల్లుకు ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వేసిన రోడ్డు ఇసుక వాహనాల వల్ల పూర్తి స్దాయిలో దెబ్బతిని పోయిందని అన్నారు.మినగల్లులో ఇసుక రీచ్ ఏర్పాటు చేసి ఈ గ్రామ రూపురేఖలు మార్చివేశారని మినగల్లు గ్రామం పూర్తి స్దాయిలో దెబ్బతిని పోయిందని అన్నారు.మినగల్లు ఇసుక రీచ్‌కి అనుమతి లేకుండా పూర్తి స్దాయిలో అక్రమ రవాణా సాగుతుందని అన్నారు. మినగల్లు గ్రామంలో రోడ్లన్ని దెబ్బతిన్నాయి. సదరన్ ఛానల్‌పైన బ్రిడ్జి పడిపోయినా పటించుకోలేదని ఆయన విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రానుంది.టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే గ్రామాన్ని అన్ని విధాలా అబివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య ,జిల్లా రైతువిబాగం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అద ్యక్షులు ఎం.వి శేషయ్య,జిల్లానాయకులు బత్తల హరికృష్ణా, జూగుంట పురుషోత్తమ్ ,తాళ్ల నరసింహస్వామి,బండ్ల కొండయ్య, మినగల్లు నాయకులు శశిదర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, జొన్నవాడ సర్పంచ్ పెంచలయ్య, వల్లూరు శ్రీనివాసులు,దశరద్,పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గోన్నారు.

## ఏలేశం వివాహానికి హాజరైన కంభం



**వింజమూరు,సెప్టెంబర్1,ప్రభాతవార్త:** వింజమూరు మండలం గుండెమడకలకు చెందిన ఏలేశం జనార్ధన్‌రెడ్డి-సుజాత ల కుమార్తె లక్ష్మీప్రసన్న వివాహ నలుగు వేడుకలకు ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి హాజరై నూతన వధువును ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ఏలేశం ప్రభాకర్‌రెడ్డి, హేమలత, ఏలేశం నరోత్తమరెడ్డి, ఉదయ్‌భాస్కర్‌రెడ్డి, వైసిపినాయకులు దాట్ల విజయభాస్కర్‌రెడ్డి, జి.వెంగళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ జగనన్న సంక్షేమ ఫలాలు



**వింజమూరు,సెప్టెంబర్1,ప్రభాతవార్త:** వింజమూరు మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందేవిధంగా గృహసారధులు , వాలంటీర్లు కృషి చేయాలని జెసిఎస్ కన్వీనర్ పల్లాల ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బుక్కాపురం లో సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, వాలంటీర్లతో జెసిఎస్ కన్వీనర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి కుటుంబం లబ్ధిపొంది ఉందనా న్నరు. వారందరినీ గృహసారధులు తరచూ కలుస్తూ సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి రానున్న ఎన్నికల్లో రానున్న ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గృహసారధులు ప్రభుత్వం కల్పించే భీమాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వింజమూరు మండల సోషల్‌మీడియా కన్వీనర్ శివారెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సి.పి.ఎం సమరభేరి వాల్ పోస్టర్‌లు ఆవిష్కరణ



**బిట్రగుంట,సెప్టంబర్1,ప్రభాతవార్త:**కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై సి.పి.ఎం సమరభేరి నిర్వహించనున్నట్లు మండల సి.పి.ఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్యచెప్పారు.మండల సి.పి.ఎం కార్యాలయంలో శుక్రవారం విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై ఈనెల 4వతేదీన మండల కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రధానంగ ధరలు తగ్గించాలని,ఉద్యోగావకాశాలు కల్పించాలని,కరంటు చార్టీలు తగ్గించాలి తదితర డిమాండ్ల తో ఈఅజండాలో చేర్చనున్నట్లు తెలిపారు.అందుకు సంబందించిన సమరభేరి వాల్‌పోస్టర్లనుఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో సి.పి.ఎంజిల్లా కమిటి సభ్యురాలుఎస్.కె రెహనాబేగం,సి.ఐ.టి.యు మండల కార్యదర్శి సి నరహరి,ఆపార్టీ నేతలు ఎస్.కె అన్వర్‌బాష,ఎన్ రామయ్య,తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరలో మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థులకు ఓరియంటేషన్



**కొడవలూరు సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** కొడవలూరు మండలం, నార్త్‌రాజుపాలెంలోని శ్రీవెంకటేశ్వర గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల ఆవరణంలో 2023-2024 విద్యాసంవత్సరానికి గాను బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాని శుక్రవారం నిర్వహించినట్లు విద్యా సంస్థ ప్రిన్సిపల్స్ డాక్టర్ వి. అనీల్‌కుమార్, డాక్టర్ ఎ. హజరతయ్య, డాక్టర్ సి. మధుసుధనరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొదటి కార్యక్రమంగా విద్యార్థులతో ప్రార్థన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం సంబంధిత విద్యా సంవత్సర ప్రిన్సిపల్స్ ఇంజనీరింగ్ విద్యకు సంబంధించి విద్యార్థిని, విద్యార్థులకు మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు జెఎన్‌టియుఎ యూనివర్సిటీ మరియు కళాశాలల నియమ నిబంధనలు స్పష్టంగా తెలియజేశారు అని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీవెంకటేశ్యర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పి. గుణశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు విద్యాసంస్థల తరఫన అభినందనలు తెలిపారు. నిర్వహించిన కార్యక్రమాని ముఖ్య అతిథిగా అన్నదాత మణి అలియాస్ ప్రాసమణి విచ్చేశారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గోన్నారు.

## 23వ డివిజన్‌లో నూతన పెన్షన్లు



**నెల్లూరు సిటీ, సెప్టెంబరు 1,ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ 23వ డివిజన్‌లో నూతన వైఎస్సార్ పెన్షన్‌లను స్థానిక కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసులరెడ్డి పంపిణీ చేశారు. నెల్లూరు పార్లమెంటు సభ్యులు నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి సూచనల మేరకు పడారుపల్లి, రాజువారివీధి-01, సచివాలయం నందు8, పోలేరమ్మ చెట్టు వీధి-01, సచివాలయం నందు 6, పోలేరమ్మ చెట్టు వీధి -02, సచివాలయం నందు 6, ఇందిరమ్మ కాలనీ సచివాలయం నందు-04 మొత్తం గాను 24 పెన్షన్లు వృద్దులకు, వికలాంగులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్‌ఛార్జి పుల్లారెడ్డి, సచివాలయం వెల్ఫేర్ సెక్రటరీలు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్.ఎస్.ఆర్‌లో ఘనంగా ఓరియంటేషన్ ప్రోగ్రాం




**బిట్రగుంట, సెప్టంబర్1, ప్రభాతవార్త:** బోగోలు మండలం కడనూతల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారంనాడు మొదటి సంవత్సరం బిటెక్‌లో చేరిన విద్యార్థినీ విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ఘనంగ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.ఎస్‌రెడ్డి తెలిపా రు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు కళాశాల అందజేస్తున్న అన్ని సౌకర్యాలను అంటే కరికు లం,నన్‌కరికులం ఎక్స్ట్రా కరికులం గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహనకల్పించారు.తదనంతరం అన్నివి భాగాల అదిపతులు పాల్గొని వారి విభాగాలు అందజేస్తున్న సౌకర్యాలగూర్చి పిల్లలకు వారి తల్లిదండ్రులకు తెలియజేశారు .ఈకార్యక్రమంలో కళాశాల పాలనాదికారి ఆర్.వి రమణారెడ్డి,అన్ని విభాగాల అదిపతులు ప్లేస్‌మెంట్ అదికారులు నూతన విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పోస్టర్‌లను అంటిస్తే తప్పు.. అక్రమంగా గ్రావెల్‌ను తరలిస్తే తప్పులేదా?

**కావలిరూరల్, సెప్టంబర్1, ప్రభాతవార్త:** ప్రజాధనాన్ని దుర్విని యోగం కాకుండ ప్రజలకు వాస్తవాలను తెలియపరచే పోస్టర్ల ను అంటిస్తే తప్పు ఎలాఅవుతుంది,అక్రమంగ గ్రావెల్‌ను తరలి స్తే తప్పులేదాయని పి.ఎస్.ఆర్ చారిటబుల్‌ట్రస్ట్ అదినేత పసు పులేటి సుదాకర్ ప్రశ్నించారు.కావలి పి.ఎస్.ఆర్ చారిటబు ల్‌ట్రస్ట్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేఖర్ల సమా వేశంఏర్పాటుచేసి మాట్లాడారు.గత మూడు రోజులుగ కావలి రూర ల్‌మండలం రుద్రకోట చెరువులో కెజిఎఫ్ తరహా లోగ్రావెల్‌ను త్రవ్వి ప్రజాదనాన్ని దుర్వినియోగం చేస్తున్నా రని గ్రామస్తులతో కలసి కావలి ఆర్.డి.ఒకు ఫిర్యాదుచేయగ ఆ యన తమకు సంబందం లేదని తెలియ జేయడంతోప్రజా ధనం దుర్వినియోగం కాకుండ ప్రజలకు గ్రావెల్ మాఫియాగురించి



తెలిసేవిదంగ పోస్టర్ల ద్వారా తెలియ జేశామన్నారు.ఈపోస్టర్లను పోలీసులు,కార్యకర్తలను అడ్డుపెట్టుకొని తొలగించడం జరిగింద న్నారు.ప్రజలకు గ్రావెల్ మాఫియాగురించి వివరించేందుకు పోస్టర్లు అతికిస్తే అతికించే వారిని అరెస్టుచేసి కేసులుపెట్టడం న్యాయమేనా అని ప్రశ్నించారు.పోస్టర్లు అంటిస్తే తప్పుఎలాఅవుతుందని,గ్రావెల్ అక్రమంగ తవ్వితే తప్పుకాదా అని పోలీసులు,ప్రభుత్వాన్ని ఆయన సూటిగ ప్రశ్నించారు2019ఎన్నికలముందునుంచే ప్రజలకు ప్రజలకు విస్తృంగ సేవచేస్తున్న తాము ప్రజాసేవకే అంకితమని స్పష్టంచేశారు.15ఏళ్ళగ రాజకీ యాల్లో వున్న కావలి ఎం.ఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి గ్రావెల్ ఇసుక తవ్వడం తప్పితే ప్రజలకు ఏంచేశారో చెప్పాలని సవాల్‌విసిరారు.దమ్ముంటే గ్రామాలల్లో ఇద్దరం కలసి పర్యటిద్దామనిప్రజలే ఎవరేం చేశారో చెబుతారని అన్నారు.కల్తీ మద్యాన్ని విచ్చలవిడిగ పంపిణీచేసి మన్నెమాల సుకుమార్‌రెడ్డిని ఇరికించిన ఎం.ఎల్.ఎ కక్షపూరిత రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవుపలికారు.సిద్దాంతపరంగ తాను ప్రజలకు సేవచేస్తున్నానని తనకార్యకర్తల జోలికొస్తే చూస్తూ వూరుకోనని గ్రావెల్ మాఫియాపై ఉక్కు పాదంమోపుతానని ఎక్కడ గ్రావెల్ తవ్వినా అడ్డుకుంటానని హెచ్చరించాడు.

## భవననిర్మాణ కార్మికుడికి 20వేల ఆర్థిక సాయం



**కావలి, రూరల్, సెప్టంబర్1, ప్రభాతవార్త:** కావలి వైకుంటపురానికి చెందిన భవన నిర్మాణకార్మికుడు ఉదయగిరి శివయ్య గతకొన్ని రోజులక్రితం పనిచేస్తున్న సమయంలో రెండవ అంతస్తుపైనుండి ప్రమాదవశాత్తు కిందపడిపోయి తలకు బలమైన గాయాలు కావడంతో భవననిర్మాణ కార్మికుడు శివయ్య కుటుంబాన్ని పరామర్శించి శుక్రవారం సెంట్రింగ్ యూనియన్ అద్యక్షుడు చినపుల్లయ్య గౌరవాధ్యక్షుడు వేమిరెడ్డి కృష్ణారెడ్డి,తలకాయల క్రిష్టయ్య,కార్యదర్శి ఎస్.డి అహమద్‌భాషా,సహాయకార్యదర్శి తుళ్ళూరు సుదాకర్,ఉపాద్యక్షుడు ఉప్పాల రాము,38వార్డు మాజీ కౌన్సిలర్ గుడ్లూరు మాల్యాద్రి,తాపీమేస్త్రి గౌస్‌బాష,శివయ్య భార్య మనీషకి 20వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు.ఈసందర్బంగ గౌరవాధ్యక్షుడు వేమిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడారు.భవన నిర్మాణ సమయంలో పైనుండిపడి తలకు తీవ్రగాయాలైప్రవేటువైద్యశాలలో చికిత్స పొందుతున్నాడని ,సెంట్రింగ్ యూనియన్ తరపున ఈసాయమందించామని చెప్పారు.అవసరమైతే మరలా సహాయం చేస్తామని ప్రకటించాడు.శివయ్య కుటుంబానికి ఎల్లవేళలా అండగ ఉంటామని అన్నారు.

## వృద్ధులకు చీరలు,జాకెట్లు వితరణ



**కావలి, రూరల్, సెప్టంబర్1, ప్రభాతవార్త:** కావలి పట్టణం జనతాపేట నివాసులు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా విశ్రాంత ఉద్యోగి ఎం తులసి తల్లి ఈస్వరమ్మ ఎనిమిదవ వర్థంతి సందర్బంగ శుక్రవారం సంయక్తసేవాసంస్త వ్యవస్తాపక అద్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆద్వర్యంలో 10మంది నిరుపేద వృద్ధ మహిళలకు చీరలు,జాకెట్లుభోజన పాకెట్లు,వితరణగ చేశారు.ఈకార్యక్రమంలో దాత సులసి భర్త విశ్రాంత ప్రిన్సిపాల్ తలారి పోతురాజు మరియు వారి కుటుంబ సభ్యులు తెలంగాణ న్యాయవాదలు కలసి ఈకార్యక్రమం నిర్వహించారు.ఈసందర్బంగ పోతురాజు మాట్లాడారు తనసతీమణి అమ్మపేరుమీద ప్రతిఏడాది వస్త్రదానం చేస్తామని,ఈఏడాది సంయక్తసేవాసంస్తద్వారా చేయడం సంతోషదాయకమన్నారు.పేదలకు ప్రతినిత్యం సేవలుఅందిస్తు ముందుకు పోతున్న సంస్త సభ్యులను ఈసందర్బంగ అభినందించారు.

## నేడు దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు

**కోవూరు , సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి దివంగత నే వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను శనివారం కోవూరు మండల వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ కన్వీనర్ సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ స్థానిక మైథిలి సెంటర్ వద్ద నున్న దివంగత నేత విగ్రహానికి కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి నివాళులర్పిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.



## కోవూరులో మెగా రక్తదాన శిబిరం విజయవంతం



**కోవూరు , సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** కోవూరులోని జనసేన పార్టీ కార్యాలయ ప్రాంగణంలో సెప్టెంబర్ 2వ తేదిన జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా అధ్యక్షుడు సీహెచ్ మనుక్రాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు కోవూరు నియోజకవర్గ జనసేన పార్టీ కేర్ టేకర్‌లు సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, గుడి హరికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేయడమనేది ప్రాణదానంతో సమానమని, తమ జనసైనికులు స్వచ్ఛంతంగా ఈ కార్యక్రమంలో పాల్గొని వంద మందికి పైగా రక్తదానం చేయడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. రానున్న రోజుల్లో ఇటువంటి సేవా కార్యక్రమాలను మరిన్ని చేసి పార్టీని బలంగా ముందుకు తీసుకెళ్లేలా దృష్టి పెడతామన్నారు. ఇప్పటికే ప్రజలు ప్రస్తుత ప్రభుత్వం పనితీరుపై విసిగి వేజారి ఉన్నారన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడంలో జనసైనికులు ఎల్లవేళలా ముందంజలో ఉంటారన్నారు. శనివారం కార్యాలయంలో జరిగే పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలకు జనసైనికులు , మెగా అభిమానులు తప్పక హాజరై జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపుని చ్చారు. జనసేన జిల్లా నేతలు వై. రవికుమార్, కె. కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మున్వర్ బాషా, మండల పార్టీ అధ్యక్షులు అల్తాఫ్, శ్రీనాథ్, పవన్ , మాధవ్, మారుతీ తన్మయ్, రాము, జనసైనికులు ఉన్నారు.

## గ్యాస్ ధర తగ్గించడం హర్షణీయం



**నెల్లూరు సెప్టెంబర్ 1, ప్రభాతవార్త-వైద్యం** బడుగు బలహీనవర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకునే ప్రధాని నరేంద్రమోదీ రూ.11వందల పైచిలుకు ఉన్న గ్యాస్ ధరపై రూ.200 తగ్గించడం హర్షించదగ్గ విషయమని భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోట్లూరి శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో పోట్లూరి విలేఖరుల సమావేశం నిర్వహిం చా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ఉజ్వల ఉచిత గ్యాస్ పథకం ద్వారా ఇప్పటికే సుమారు 10కోట్ల గ్యాస్ కనెక్షన్లకు అదనంగా మరో 75లక్షల ఉచిత గ్యాస్ కనెక్షన్లతోపాటు రూ.200లను తగ్గించా రన్నారు. కొంతమంది కుహనా రాజకీయ నాయకులు ఇది రాజకీయ లబ్దికోసమేననడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ధరలను నియంత్రించలేని రాష్ట్ర ప్రభుత్వం ధరలు కేంద్రం ధరలను తగ్గిస్తే విమర్శించడం వారి చేతకానితనానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీ పేదల అభ్యున్నతికి ఎలాంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టకపోగా మోదీ చేస్తున్న అభివృద్ధిని విమర్శించడం సిగ్గుటన్నారు. ఈ సమావేశంలో ఆయనతోపాటు జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు చచ్చాల ప్రసాద్ పాల్గొన్నారు.

## ఐహెచ్‌ఆర్‌పి జిల్లా అధ్యక్షుడుగా అబ్దుల్‌రసూల్



**నెల్లూరు సెప్టెంబర్ 1, ప్రభాతవార్త-వైద్యం** ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడుగా 36వ డివిజను తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ షేక్ అబ్దుల్‌రసూల్ నియమించబడ్డారు. ఈ మేరకు రసూల్‌కు న్యూఢిల్లీ కార్యాలయం నుండి గురువారం ఉత్తర్వులు అందినట్లు అబ్దుల్ రసూల్ విలేఖరుల సమావేశంలో తెలియచేశారు. గతంలో ఆయన లయన్స్ క్లబ్ నెల్లూరు జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి ప్రజలకు విశిష్ట సేవలు అందించారు. ప్రస్తుతం లయన్స్ క్లబ్ నెల్లూరు జిల్లా చైర్మన్‌గా కొనసాగుతున్నారు.

## పౌష్టికాహారం తీసుకుంటేనే అరోగ్యంగా ఉంటారు




**బుచ్చి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** పౌష్టికాహారం తీసుకుంటేనే బాలింతలు,గర్భవతులు,పిల్లలు అందరు ఆరోగ్యంగా ఉంటారని ఎసిడిపిఒ టి అరుణ తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని ఇస్కపాళెం కామాక్షమ్మ కాలనీలో జరిగిన పౌష్టికాహార వారోత్సవాల ప్రారంభంలో ఆమె మాట్లాడుతు అంగన్‌వాడీ కార్యకర్తలు పరిశరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు,ఆశావర్కర్లు, ఎఎన్‌ఎంలు అందరు సమన్వయంతో వ్యవహారిస్తే గ్రామంలో ఆరోగ్యవంతమైన బిడ్డలు ఉంటారని,తల్లులు కూడా ఆరోగ్యంగా ఉంటారని ఆమె సూచించారు.ప్రస్తుతం వాతావరణం కూడా మారుతుంది కాబట్టి మరింత జాగ్రత్తగా ఉండాలని అన్నారు. . ఎక్కడ రక్తహీనత అనేది రాకుండా ప్రతి గర్భవతిని అత్యంత జాగ్రత్తగా పరిశీలించాలని ఆమె సూచించారు.ఈ సందర్బంగా పౌష్టికాహారానికి సంబందించి కూరగాయాలు,ఫ్రూట్స్ గురించి ఆమె వివరించారు.ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ శకుంతల,మహిళా పోలీస్ పవన్‌కుమారి, అంగన్ వాడీ కార్యకర్తలు రాజకుమారి,జ్యోతి, హైమావతి, ఆశావాలింటరీలు లక్ష్మీ,భవానీ, దొరసానమ్మ పాల్గొన్నారు. ఈనెల 1 నుండి 30 వరకు ఈకార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎసిడిపిఒ తెలిపారు.

## మా గోడు పట్టించుకోండి అయ్యా ...



**వరికుంటపాడు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** జాతీయ ఉపాధి హామి పథకంలో ఎన్నో సంవత్సరాలుగా పని చేస్తున్నామనీ,చాలీ చాలనీ జీతాలతో కుటుంబ జీవనం కష్ట సాధ్యంగా మారిందనీ ,కనీసం మీరైనా మా గోడు పట్టించుకొండి అయ్యా అంటూ వరికుంటపాడు మండలంలో పని చేసే ఫీల్ అసిస్టెంట్ లు శక్రవారం మండల పరిషత్ కార్యాలయం వద్దకు వచ్చిన ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు.కనీసం మీరైనా ముఖ్యమంత్రి దృష్టికి తమ సమస్యలను తీసుకువెళ్ళి ,పరిష్కారం చూపగలరనీ సమన్వయకర్తకు విన్నవించుకున్నారు.తమకు కనీస వేతనం 20 వేలు రూపాయలు అందించాలనీ,మ్యాన్‌డేస్ విధానం రద్దు చేయాలనీ ,ప్రమాదంలో మృతి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబాలకు 10 లక్షల రూపాయలను ప్రభుత్వం అందించాలనీ ఫీల్డ్ అసిస్టెంట్ లు విజ్ఞప్తి చేశారు.

## 6 నుండి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**దుత్తలూరు(వరికుంటపాడు), సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** త్రైత సిద్ధాంతము ఆధ్వర్యంలో ఈ నెల 6 వ తేది నుండి శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను దుత్తలూరు సెంటర్ నందు నిర్వహించనున్నట్లు త్రైత సిద్ధాంతం ప్రబోద సమితి-ఇందూ జ్ఞాన వేదిక కమిటీ అధ్యక్షులు జి.ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమములో భాగంగా మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 150 మంది విద్యార్థులకు గీతారత్నాల గ్రంధాలను అందించడం జరిగిందన్నారు.అలాగే 7 వ తేదిన వ్రాత పరీక్షలను నిర్వహించి,బహుమతులు అందజేస్తామని ఆయన తెలిపారు.అలాగే 6 వ తేదిన పూజా కార్యాక్రమముతో మొదలై,9 వ తేది గ్రామోత్సవంతో వేడుకలు ముగుస్తాయనీ తెలిపారు.కావున భక్తులు తరలివచ్చి వేడుకలల్లో భాగస్వామ్యులు కావాలనీ ఆయన కోరారు.



## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం




**సైదాపురం, సెప్టెంబరు 1,ప్రభాతవార్త** పుట్టిన బిడ్డలకు ఆరు నెలల పాటు తల్లి పాలే శ్రేయస్కరమని రాపూరు సీడీపీఓ సునంద తెలిపారు. మండల కేంద్రమైన సైదాపురం, చాగనం, కోమటిగుంటరాజుపాలెం గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మహాఉత్సవంలో భాగంగా గర్భవతులకు, బాలింతలకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లులు బిడ్డలకు ఆరు నెలల పాటు తల్లిపాలే తప్పనిసరిగా ఇవ్వాలని తెలిపారు. ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త ప్రతి ఇంటిని పరిశీలించి తక్కువ బరువుతో పుట్టిన పిల్లలకు మంచి పౌష్టిక విలువలు కలిగిన ఆహారంపై తల్లులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈనెల 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఈ పోషణ మహాఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రాధిక, ధనలక్ష్మీ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వీఆర్‌ఏ మృతి



**సైదాపురం, సెప్టెంబరు 1,ప్రభాతవార్త** మండల పరిధిలోని గులించర్ల గ్రామ రెవెన్యూ సహాయకురాలుగా విధులు నిర్వహిస్తున్న జెడ్డా పెంచలమ్మ(54) అనారోగ్య కారణం వలన శుక్రవారం ఉదయం మృతి చెందారు. ఈ సందర్భంగా వీఆర్‌ఏ మండల అధ్యక్షులు ఎం.అంకయ్య ఆధ్వర్యంలో మండల వీర్‌ఏలు వారి కుటుంబానికి ఆర్థికసాయం అందించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళులర్పించినవారిలో వీఆర్‌ఏ శ్రీనివాసులు, అంకయ్య, రత్నయ్య, నరసింహులు ఉన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో విచ్చలవిడిగా బెల్టు షాపులు..

**సైదాపురం, సెప్టెంబరు 1,ప్రభాతవార్త** సైదాపురం మండలంలోని గ్రామాల్లో విచ్చలవిడిగా కొంతమంది బెల్టు షాపులు ఏర్పాటు చేసుకొని అక్రమ మద్యం అమ్మకాలు జోరుగా నిర్వహిస్తుండటంతో మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ మద్యాన్ని కట్టడి చేయాల్సిన ఎక్సైజ్ అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకుండా వ్యవహారిస్తుండటంతో బెట్టు షాపుల నిర్వాహకులు ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారు. గ్రామాల్లో పూర్తిగా మద్య నిషేధం చేయాలని ఓ పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృతనిశ్చయంతో ఉండటంతో.. అధికారుల నిర్లక్ష్యం వలన యధేచ్చగా అక్రమ మద్యం ఏరులై పారుతుందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని సైదాపురం, పెరుమాళ్ళపాడు, దేవరవేమూరు, రామసాగరం, అనంతమడుగు, లింగసముద్రం, తోకలపూడి, కట్టుబడిపల్లి, చాగనం గ్రామాల్లో కొంతమంది వ్యక్తులు బహిరంగంగా బెల్టు షాపులు నిర్వహిస్తూ ఎంఆర్పీ కంటే వంద రూపాయలు ఎక్కువ తీసుకొని అక్రమ మద్యం అమ్మకాలు యధేచ్చగా సాగిస్తున్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేసే సిబ్బందితో బెల్టు షాపు నిర్వాహకులు కుమ్మక్కై వారి వద్ద నుంచి ఎంఆర్‌ఆర్పీ కంటే అదనంగా రూ.20లు ఎక్కువ ఇచ్చి ఎక్కువ మొత్తంలో మద్యాన్ని కొనుగోలు చేసి బెల్టు షాపు నిర్వాహకులు వంద రూపాయలు అదనంగా అమ్ముకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ బెల్టు షాపుల వలన గ్రామాల్లోని ప్రజలు మద్యానికి బానిసలై తమ జీవితాలను, కుటుంబాలను నాశనం చేస్తున్నారంటూ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మద్యం అమ్మకాలు కట్టడి చేయాల్సిన అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని దీంతో బెల్టు షాపు నిర్వాహకులు బహిరంగంగా అధిక సంఖ్యలో డబ్బులు తీసుకుంటూ యధేచ్చగా మద్యం అమ్మకాలు సాగిస్తూ లక్షలు దోచుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బెల్టు షాపులు కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## మినుములు సబ్సిడిపై అందిస్తాం

**వరికుంటపాడు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** మినుము పంటను సాగు చేసుకునే రైతులకు సబ్సిడిపై విత్తనాల మినుములను ప్రభుత్వం అందిస్తుందనీ ,కావాల్సిన రైతులు రైతుభరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలనీ మండల వ్యవసాయాధికారి వి.రవి కుమార్ తెలి పారు.ప్రస్తుత సీజన్లో మండలంలో సుమారుగా 1300 ఎకరాలను మినుము పంట వేసేందుకు భూములను సిద్దం చేశారనీ ,కాబట్టి ప్రభు త్వం మినుము పంటలో ప్రధాన సమస్య అయిన పల్లాకు తెగులును తట్టుకునే రకం అయిన పియూ 31,టి బిజి 104 రకాలను రైతు భరో సా కేంద్రాల ద్వారా సరఫరా చేస్తుం దనీ,వీటి ధర 30 శాతం సబ్సిడి తో 4 కేజిలను329 రూపాయలకే ప్రభుత్వం అందిస్తుందన్నారు.కావున అవసరమైన రైతన్నలు వెంటనే రైతు భరోసా కేంద్రాలలో విఎఎ ల వద్ద నగదు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలనీ వ్యవసాయాధికారి రవికుమార్ తెలిపారు.

## తిక్కవరంలో కొత్తపెన్షన్లు పంపిణీ



**మర్రిపాడు, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం కొత్తపెన్షన్లు మంజూరు చేసిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక వైసిపి నాయకులు చంద్ర నారాయణస్వామి , సర్పంచ్ బిల్లుపాటి రమాదేవి, సచివాలయ కన్వీనర్, బోయపాటి నాగేశ్వరరావులు , వెల్ఫేర్ అసిస్టెంట్‌లు, గృహ సారథులు, స్థానిక వాలంటీర్లుతో కలసి కొత్తపెన్షన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యేవిక్రమ్‌రెడ్డికి, స్థానిక మండల, గ్రామ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ ఎర్రగంగు జగదీష్, బోయపాటి సుబ్బరాయుడు, గంగినేని వినోద్, గంగినేని అనిల్ , ముప్పాళ్ళ తిరుపతి, గంగినేని సుబ్బరాయుడు, ముప్పాళ్ళ హాజరత్తయ్య, , వాలంటీర్లు బోయపాటి మహేశ్వరి, గంగినేని సుమలత, పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఏఎస్‌పేటలో కొత్త పెన్షన్లు పంపిణీ



**అనుమసముద్రంపేట, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం 1వ తేదీనుండి కొత్త పెన్షన్ లబ్ధిదారులకు నగదు పంపిణీ చేయకుటకు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ఏఎస్‌పేట పంచాయతీ లో సర్పంచ్ తాజున్నీసా జిలానీబాషా శుక్రవారం కొత్త పెన్షన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా లబ్ధిదారులు సిఎం జగన్మోహన్‌రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు షేక్ జిలానీబాషా, ఏఎస్‌పేట మాజీ ఎంపిటిసి సభ్యులు షబ్బీర్‌బాషా బిట్-1, బిట్-2 సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్‌లు, సచివాలయ సిబ్బంది, పెన్షన్ లబ్ధిదారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## మమ.. అనిపించిన వాలంటీర్ల సమావేశం

**వరికుంటపాడు,సెప్టెంబర్ 1,ప్రభాతవార్త :** మండే ఎండను సైతం లెక్కచేయకుండా సుదూర ప్రాంతాల నుండి సమీక్ష సమావేశానికి తరలివచ్చిన గ్రామ వాలంటీర్లు కు సమావేశం ఎప్పుడు ప్రారంభం అయింది ,ఎప్పుడు ముగిసిందో తెలియక అయోమయ పరిస్థితి లో ఉసూరుమంటూ వెనుతిరిగారు.అస్సలు సమావేశం ఎందుకు పెట్టారో కూడా తెలియని పరిస్థితి లో సమావేశం ముగిసింది.అక్కడ జరుగుతున్నది వాలంటీర్ల సమీక్ష సమావేశమా లేక అధికార పార్టీ సమావేశమా అనేది ప్రశ్నార్ధకంగా మారింది. అధికారుల హడావుడి కంటే వైకాపా నేతలు హడావుడి ఎక్కువ ఉండడం ,అక్కడి కి వచ్చిన మహిళ వాలంటీర్ల చేత రోడ్ల పై పూలు చల్లించడం ,అదేవిధంగా ముఖ్య అథిధిగా వచ్చిన నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి కి స్వాగతం పలికేందుకు వైఎస్సార్ క్రాంతిపథంకు చెందిన విఓఎలు తమ అధికారి మన్ననలు పోందేందుకు చేసిన హడావుడి అక్కడికి వచ్చిన వాలంటీర్లకు ,వైకాపా నేతలకు సైతం హాస్యస్పదంగా మారింది.ఈ సమావేశం వాలంటీర్ల కా లేకా వెలుగు విఓఎల కా అనేది అర్దం కాక గందరగోళంగా మారింది.ఇదంతా ఒక ఎత్తైయితే జరిగిన సమావేశంలో అధికారులు ప్రోటోకాల్ మరిచి వేదిక పైన నేతలు స్థానం కల్పించి,ఆ నేతలతోనే సభలో మాట్లాడించడం హోదా కలిగిన వారిని మాత్రం సభలో మాట్లాడించకపోవడం పై విమర్శలు గుప్పిస్తున్నారు.

**సర్పంచ్ కు అవమానం :** మండల కేంద్రమైన వరికుంటపాడు గ్రామానికి ప్రథమ పౌరుడైన సర్పంచ్ కొండెపోగు దిలీప్ కుమార్ ను సమావేశంలో అధికారులు నిబంధనలకు తూట్లు పొడుస్తూ ,నేతలను వేదిక పైకి పిలిచిన తరువాత నామమాత్రంగా ఎదో చుట్టాన్ని పిలిచినట్లు వేదిక పైకి ఆహ్వానించడం పై ఆయన తీవ్ర ఆగ్రహాన్ని తెలుపుతూ,వెనుకబడిన తరగతులకు చెందిన వ్యక్తిని కాబట్టే తనను అధికారులతో పాటు నియోజకవర్గ నేతలు అవమానపరుస్తున్నారంటే ఆవేదన చెందుతూ సోషల్ మీడియాలో వార్త హల్‌చల్ చేస్తుండడం తో దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తూన్నారు.ఇలా వాలంటీర్ల సమీక్ష సమావేశం కాస్తా వైకాపా నేతల సమావేశంగా మారింది.దళితులపై చిన్న చూపు చూస్తున్న అధికారపార్టీకి దళిత వర్గాలు దూరం అయ్యో పరిస్థితి నెలకొంది.ఏది ఏమైనా ఉదయగిరి నియోజకవర్గం లో వైకాపా కు కంచుకోట అయిన వరికుంటపాడు మండలంలో వస్తున్న సమస్యలు నియోజకవర్గ సమన్వయకర్తకు తలనొప్పిగా మారింది.అటు దళితులే కాక మండలంలో బలమైన మరో సామాజిక వర్గం నేతలు కూడా పార్టీకి గుడ్ బాయ్ చెప్పే పరిస్థితులు మండలంలో తాండవిస్తున్నాయి.తమ గెలుపు కోసం ఆశలు పెట్టుకొని వాలంటీర్ల ద్వారా ప్రజల్లోకి వెళ్ళాలి అనే ఆలోచనతో ఏర్పాటు చేసుకున్న వాలంటీర్ల సమీక్షా సమావేశం కాస్త తూతూ మంత్రంగా జరగడం ,గెలుపు గుర్రాలకు గండి పడడమేనా అనే సందిగ్ధత నెలకొంది...

## లాభదాయకంగా చిరుధాన్యాల సాగు



**వలేటివారిపాలెం సెప్టెంబరు 1 , ప్రభాతవార్త** చిరుధాన్యాల సాగు రైతులకు లాభదాయకంగా ఉంటుందని నెల్లూరు జిల్లా ఆత్మ డిప్యూటీ డైరక్టర్ శివనారాయణ అన్నారు.వర్షాభావ పరిస్దితులలో సైతం తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించవచ్చని ఆయన వివరించారు. శుకృవారం వలేటివారిపాలెం రైతు భరోసా కేంద్రావరణలో మండల స్దాయి రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి హేమంత్ భరత్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాగులు కొర్రలు,సజ్జలు,జొన్నలు తదితర చిరుధాన్యాల సాగు వర్షాభావానికి సైతం తట్టుకుంటాయన్నారు. తక్కువ నీటితో ఈ పంటలు పండించవచ్చన్నారు.తక్కువ పెట్టుబడితో పండించే ఈ పంటల వలన ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు. కావున వీటిని సాగు కు ఉపక్రమించాలని ఆయన రైతులకు సూచించారు.ఈ ఖరీఫ్‌లో కందిసాగును ఈ సెప్టెంబరు నెలాఖరుకు పూర్తిచేయాలన్నారు.కృషి విజ్ఞాన కేంద్ర అధికారి విజయకుమార్ మాట్లాడుతూ మిరపసాగులో ఎదురయ్యే ఒడిదుడుకులు, నివారణోపాయాలు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యులు అనుమోలు లక్ష్మినరసింహం,సర్పంచ్‌లు సాధు శ్రీలత, గురిజాల కిష్టయ్య, రైతునేతలు పరిటాల వీరాస్వామి, పల్లాల వెంకటేశ్వర్లు, బొమ్మరెడ్డి తిరుపతరెడ్డి,వ్యవసాయశాఖ సిబ్బంది ఏ.సురేష్,ఇ.సురేష్, నాగరాజు, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై ఆర్.డి.ఒ విచారణ



**జలదంకి, సెప్టంబర్1,ప్రభాతవార్త:** కావలి ఆర్.డి.ఒ సీనానాయక్ శుక్రవారం భూఫిర్యాదులపై విచారణ చేశారు.స్తానిక తహసిల్‌దార్ కార్యాలయానికి విచ్చేసిన ఆర్.డి.ఒ స్పందన,జగనన్నకు చెబుదాం కార్యక్రమాలలో జలదంకి మండల పరిధిలోని పలుగ్రామాలనుంచి అందిన వినతులను గూర్చి సమగ్రంగ విచారించారు. తహసిల్‌దార్ పద్మావతి,డి.టి భరత్,ఆర్.ఐ శ్రీనివాసుల వి.ఆర్.ఒలతో చర్చించారు.సమస్యల మూలాల గూర్చి తెలుసుకున్నారు.పరిష్కారానికి ఏచర్యలు తీసుకున్నారువంటి వివరాలను గూర్చి ప్రశ్నించారు.ఫిర్యాదు దారులతో కూడా ఫోన్‌లో సంభాషించి సంబందిత డాక్యుమెంట్ల వివరాలు తదితరాలను ఆరాతీశారు.త్వరలో పరిష్కారంచేస్తామని తెలియజేశారు.

## హైస్కూల్లో రాష్ట్రస్తాయి ఐ.టి వింగ్ నోడల్ అధికారి బైజ్యుస్ టాబ్‌లను పరిశీలన



**మనుబోలు, సెప్టంబర్1,ప్రభాతవార్త:** స్తానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలకు శుక్రవారం ఉదయం స్టేట్‌టీం సభ్యులు కమీషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఐ.టి వెంగ్‌నోడల్ అదికారి రమేష్ బైజ్యుస్ ట్యాబ్‌లను పరిశీలించారు.హైస్కూలుకు రాష్ట్ర ప్రభుత్వం ఈట్యాబులను అందజేసింది.వీటిద్వార 8,9 విద్యార్ధులకు అన్‌లైన్‌భోదనచేస్తారు.ఈప్రయత్నంలో వాటి పనితీరును తెలుసుకునేందుకు ఆయన విచ్చేశారు.వీటివల్ల విద్యార్ధుల కంటేమ్టగ ఉపయోగపడుతుందిని నోడల్ అదికారిరమేష్ తెలిపారు.అనంతరం బాలికల ఉన్నతపాఠశాలనుకూడా పరిశీలించారు.హెచ్.ఎం కె దేవడ్‌తో ఆయన సమీక్షించారు.సమగ్రశాక్ష ఎ.పి.ఒ ఎ ప్రసాద్,నోడల్‌అఫీసర్ కె.వి.ఆర్ మూర్తి ఆయనవెంట పర్యటించారు.

## వైభవంగా లక్ష్మీ కుబేర డాలర్ల పూజ

**కోవూరు , సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న గ్రామదేవత నాగవరపమ్మ దేవస్థానంలో శ్రావణ మాస శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రాత:కాలమునే ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం అమ్మవారి అనుగ్రహం కొరకు 1008 శ్రీ లక్ష్మి కుబేర డాలర్లతో వంద వెండి పుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అమ్మణ్ణి చీర, రవిక, లక్ష్మీకుబేర డాలర్లను ప్రధాన అర్చకులు సుబ్బరామయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో రుత్వికులు మురళీస్వామి, వంశీ స్వామి, సుబ్బయ్య స్వామి, తదితరులు ఉన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు అమలు- తలమంచి

**తోటపల్లిగూడూరు, సెప్టెంబరు 1,ప్రభాతవార్త** వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల అమలు జరుగుతుందని సచివాలయ కమిటీ కన్వీనర్ తలమంచి సురేంద్రబాబు తెలిపారు. శుక్రవారం తోటపల్లిగూడూరు మండలంలోని కోడూరు బీట్-1, బీట్-2 లోని సచివాలయాల పరిధిలో ఆయా గ్రామాల నాయకులతో, కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారథులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తలమంచి సురేంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నారని అన్నారు. అవినీతికి తావులేకుండా పరిపాలన అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం

**ఇందుకూరుపేట, సెప్టెంబరు 1,ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలం మైపాడు గ్రామంలో రెండో రోజు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొవ్వూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పాల్గొని ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాలను గురించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమ ఫలాలు సమృద్ధిగా అందుతున్నాయని తెలిపారు. ప్రజలందరూ ఆలోచించి మరొకసారి జగన్‌మోహన్‌రెడ్డికి పట్టం కట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎల్‌డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, జడ్పీవైస్‌చైర్మన్ జయలక్ష్మమ్మ, నల్లపరెడ్డి రెహన్‌రెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ వీరేంద్ర, మైనార్టీ అధ్యక్షులు షేక్ సబీర్, మత్స్యకార నాయకులు శ్రీహరికోట ప్రసాద్, మైపాడు సర్పంచ్ సంఘం వెంకయ్య, పల్లిపాలెం నాయకులు సిగనం సుబ్రహ్మణ్యం, తుమ్మల ప్రసాద్, పకీర్, అబ్బిరెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## రైతు భరోసా నగదు జమ

**ఇందుకూరుపేట, సెప్టెంబరు 1,ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని కౌలు రైతులకు మొదటి విడత రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఇందుకూరుపేట సహాయ సంచాలకులు ఏ.రాజ్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన రైతు భరోసా డబ్బులు పొందిన కౌలు రైతుల వివరాలు తెలియజేశారు. ఇందుకూరుపేట డివిజన్ పరిధిలోని ఇందుకూరుపేట, తోటపల్లిగూడూరు, ముత్తుకూరు మండలాల్లోని మొత్తం 221 మంది కౌలు రైతులకు గాను మొదటి విడతలో రైతు భరోసా ఒక్కొక్క రైతుకి రూ.7500 చొప్పున మొత్తం రూ.16,57,500లు డబ్బులు రిలీజ్ చేయడం జరిగింది. ఇందుకూరుపేట మండలంలో 176 మంది కౌలు రైతులకు రూ.13,20,000, ముత్తుకూరు మండలంలో 8 మంది కౌలు రైతులకు రూ.60వేలు, తోటపల్లిగూడూరు మండలంలో 37 మంది కౌలు రైతులకు రూ.2,77,500 నగదు జమ అయినట్లు తెలియజేశారు.

## రైతు బాంధవులు,రైతుబిడ్డ కాకాణి గోవర్ధన్‌రెడ్డి



**ముత్తుకూరు,సెప్టెంబర్1,ప్రభాతవార్త** మండలంలోని పొట్టెంపాడు పంచాయతీలో నక్కల కాలువ వద్ద జరుగుతున్న పనులను స్ధానిక రైతులు,వెంకటాచలం రైతులు 700మంది రైతులు శుక్రవారం పరిశీలిం చారు.అనంతరంవెంకటాలం వ్యవసాయ సహాయ మండలి చైర్మన్ కోడూరు ప్రతీప్‌కుమార్ రెడ్డి,పంటపాలెం సర్పంచ్ ఆలపాక సీనయ్య మాట్లాడుతూ రైతులమైన మేము వార్షాకాలంలో నక్కల కాలువ పూడిక తీయక పోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని ఈ విషయాన్ని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లడంతో వెంటనే ఆయన స్పందించి జంగిల్ క్లియరెన్స్‌కు సొంత నిధులు వచ్చించి పనులు జరుతూ ఉంటే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అక్కస్సుతో భారీ అవినీతి జరుగుతుందని ఆయన మాట్లాడటం మంచికాదన్నారు.రైతులకు మేలు చేయకుండా రైతులపై శవరాజకీయాలుచేస్తున్నారన్నారు.నోరు తెరిస్తే పచ్చి అబద్ధాలు మాట్లాడటం ఆయనకు ఆనవాయితీ అన్నారు.నక్కల కాలువ పూడికతీత పనుల వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఈ విషయాన్ని ఆయన గుర్తుంచుకోవాలన్నారు.సర్వే పల్లి రిజర్వాయర్ నుంచి వచ్చే ప్రతి నీటి బొట్టు నక్కల కాలువ నుంచి సముద్రానికి వెళ్లాలని ఈ కాలువ పూడికతీత వల్ల ఈ రెండుమండలాల పరిధిలోని వందలాదిమంది రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.1992లో నాటి ఎమ్మెల్యే సివి శేషారెడ్డి హయాంలో నక్కల కాలువ పూడికను తీశారని అప్పటి నుంచి ఈ కాలువ పూడిక తీయకపోవడంతో జంగిల్ క్లయరెన్స్ చేయాలని మంత్రి దృష్టికి తీసుకెల్లామన్నారు.ఆయన స్పందించి జంగిల్ క్లియరెన్స్ పనులను ఆమోద ముద్ర వేశారన్నారు.సోమిరెడ్డి హయాంలో నక్కలకాలువ పూడికతీత పనులు చేస్తామని హామీ ఇచ్చి గంపడు మట్టి కూడా తీయలేదన్నారు.రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని,మా ఇబ్బందులు తొలగించాలని మంత్రిని అడిగితే సోమిరెడ్డి అవాస్తవ ఆరోపణలు చేయడం మంచిపద్ధతి కాదన్నారు.కాలువ పూడికతీత పనులు,జంగిల్ క్లియరెన్స్ ఈ ఏడాది చేయకపోతే కనీసం రైతులు నార్లు వేసుకునే పరిస్థితి కూడా ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు.సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు ఎన్నిసార్లు బుద్ధి చెప్పినా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యవహార శైలిలో మార్పు రావడంలేదని రైతాంగం తీవ్ర స్ధాయిలో ధ్వజమెత్తారు.రైతులు ఉపయోగపడే పనుల్లో కూడా రాజకీయాలు చేయడం సోమిరెడ్డికే చెల్లుబాటు అవుతుంది విమర్శించారు.సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి దమ్ము,ధైర్యం ఉంటే నక్కల కాలువ అంశంపైన 2024 ఎన్నికల అంజెండాగా పోటీకి రావాలని రైతులు సవాలు విసిరారు.నక్కల కాలువతో సోమిరెడ్డి రాజకీయప్రస్థానం మొదలూందని నేడు పూడికతీత పనులపై అవాస్తవ ఆరోపణలు చేస్తున్న సోమిరెడ్డి రాజకీయ జీవితం నక్కల కాలువలో కొట్టుకుని వెళ్లి సముద్రంలో కలవడంఖాయమని రైతులు హెచ్చరించారు.కాలువ పనులను సంబంధించి 10కోట్ల రూపాయల పనులు టెండర్లు పిలవకుండా మొదలుపెట్టారని ఎవరో చెబితే ఇక్కడికి వచ్చి 10కోట్ల వరకు అవినీతి జరుగుతుందని మాట్లాడటం హాస్యాస్పందంగా ఉందన్నారు.ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు తక్కువ అవ్వడంతో రైతులందరూ కలిసి మంత్రిగారి సహకారంతో పనులు చేపట్టడం జరుగుతుందని ఆయన వెలగబెట్టే పని అయితే ప్రభుత్వం ఇచ్చిన నిధులతో మా రైతులందరూ కలిసి కొని నిధులు ఇస్తామని దానికి ఆయన సిద్ధంగా ఉన్నారని మీడియా పూర్వకంగా సవాలు విసిరారు.ఇప్పటికైనా రైతుల పక్షాన నిలబడి రైతులకు మేలు చేయాలే తప్ప కీడు చేయాలన్న మనతత్వాన్ని మానుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంఘం నాయకులు జనార్ధన్‌రెడ్డి,చంగారెడ్డి ,చంద్రశేఖర్‌రెడ్డి,కట్టా సుబ్రహ్మణ్యం,వెంకటాచలం రైతాంగం తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యూ రాష్ట్ర శిక్షణా తరగతులు వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన ఆర్ఐఓ




**నెల్లూరు,సెప్టెంబరు1 ప్రభాతవార్త-విద్య** ఈనెల 8వతేదీనుండి తిరుపతిలో నిర్వహించ తలపెట్టిన పిడిఎస్‌యూ విద్య, వైజ్ఞానిక శిక్షణా తరగతుల వాల్ పోస్టర్‌ను జిల్లా ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు లెనిన్, కార్యదర్శులు మహేష్,జానీలు మాట్లాడుతు 8నుండి మూడురోజులపాటూ తిరుపతి నగరంలో రాష్ట్రస్ధాయి విద్యా, వైజ్ఞానిక సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. తొలిరోజు జార్జిరెడ్డి స్వగ్రామం అయిన చెల్లవారి పల్లి నుండి ఎస్‌వి యూనివర్శిటీ వరకు అక్కడి నుండి జార్జిరెడ్డి స్మారక స్థూపం వరకు బైక్ ర్యాలీని నిర్వహిస్తామన్నారు. ఈ సదస్సుల్లో ముఖ్యఅతిథిగా జార్జిరెడ్డి సినిమా దర్శకులు హాజరు అవుతారన్నారు. అందరూ పాల్గొని సదస్సును విజయవంతం చేయ్యాలని కోరారు. పిడిఎస్‌యూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు శిక్షణా కార్యక్రమం



**ఉలవపాడు, సెప్టెంబర్1,ప్రభాతవార్త** మండలకేంద్రంలో ఆత్మ వారి సౌజన్యంతో రైతులకు మం డల స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గురువారం వనరుల కేంద్రం,నెల్లూరు వ్యవసాయ సహాయ సంచాలకులు సి.మారుతిదేవి మాట్లాడుతూ చిరుధాన్యాలలో ఇనుము,ఖనిజ లవణాలు ,పీచు పదార్థాలు అధికంగా ఉంటాయన్నారు.వీటిలో ఉండే అనేక రకాల పోషకాలు శరీరానికి మేలు చేస్తాయని,మన ఆరోగ్యాన్ని కాపాడతాయని తెలిపారు.ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో చిరుధాన్యాలని సాగు చేసుకోవాలని,వాటి సాగు వివరాలను వివరించారు.కృషి విజ్ఞాన కేంద్రం,నెల్లూరు,పంటల ఉత్పత్తి విభాగ శాస్త్రవేత్త కిరణ్‌కుమార్ రెడ్డి,వేరుశనగపంటలలో ఎరువులు,కలుపు యాజమాన్య పద్ధతులను వివరించారు.వేరుశనగలో అధిక దిగుబడి టాగ్-24 బదులు టిసిజిఎస్ 1694 రకాన్ని సాగు చేసుకోవాలని,ప్రాంతీయ వ్యవసాయ అధికారి బి.తిరుమలజ్యోతి మట్టి పరీక్షలు కచ్చితంగా చేయించుకోవాలని,వాటి ఫలితాలు ఆధారంగా ఎరువుల మోతాదు నిర్ణయించుకొని ఖర్చు తగ్గించుకోవాలని సూచించారు.మట్టి సమాన సేకరణ పద్ధతి మరియు పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యత,వాటి ఆవశ్యకత గురించి కృషి విజ్ఞాన కేంద్రం,నెల్లూరు,వ్యవసాయవాతావరణ విభాగ శాస్త్రవేత్త వి.తేజస్విని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల రైతులు,వి.ఏ.ఏలు పాల్గొన్నారు.

## బంగారుపతక విజేతని అభినందించిన ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి



**నెల్లూరు,సెప్టెంబరు1 ప్రభాతవార్త-క్రైం** తిరుపతి మహిళా యూనివర్శిటీలో జరిగిన ఖేలో ఇండియా ఉమెన్స్ పెన్‌కాక్ లీగ్ 2023-24 పోటీల్లో నగరంలోని స్ధానిక డాక్టర్ కిషోర్స్ రత్నం జూనియర్ కళాశాల విద్యార్ధిని వి.కృష్ణప్రియ 17 సంవత్సరాల టాంటింగ్ విభాగంలో పాల్గొని బంగారు పతకాన్ని కైవశం చేసుకుంది. ఈ సందర్భంగా బంగారు పతకం సాధించిన విద్యార్ధిని శుక్రవారం జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆయన కార్యాలయంలో మరా్యధపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు నగరా నికి చెందిన విద్యార్ధిని లీగ్ పోటీల్లో బంగారు పతకాన్ని కైవ శం చేసుకోవటం గర్వకారణమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి , దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి విజేతను అభినందించారు. అలాగే తమ విద్యాసంస్దల్లో విద్యార్ధిని లీగ్ స్ధాయిలో బంగారు పతకం సాధించటం తమకెంతో గర్వకారణమని విద్యాస ంస్ధల అధినేత డాక్టర్ కృష్ణకిషోర్, జిఎం రామూర్తి నాయుడులు పేర్కొన్నారు. డాక్టర్ కిషోర్స్ రత్నం సలహాదారు నరసయ్యనాయుడు, మనేజేర్ రవీంద్ర, పెన్‌కాక్ సిలాట్ ప్రధానకార్యదర్శి భరదా ్వజ్, కళాశాల ప్రిన్సిపాల్ జెవిడి మనోజ్ కుమార్, పాల్గొన్నారు.

## పలు అంశాలపై సమీక్షా సమావేశం



**నెల్లూరు అర్బన్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త** జిల్లా పంచాయతీ అధికారి ఎం.సుష్మిత అధ్యక్షత జిల్లా ప్రజా పరిషత్ మినీ మీటింగ్ హాల్ నందు జిల్లాలోని అందరూ డివిజనల్ పంచాయతీ అదికారులు, విస్తరణాధికారులతో స్వామిత, జగనన్న స్వచ్ఛ సంకల్పం, క్లాప్ మిత్ర శాలరీ, విండోర్ కోడ్ జనరేషన్ తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం కొడవలూరు విస్తరణాధికారి వి.నాగరాజు గంగా నదిలో పడి మరణించినందున జిల్లా పంచాయతీ అధికారి అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య కార్యనిర్వహణాధికారి బి.చిరంజీవి, పీడీ వెంకటరావు, కే.శ్రీనివాసరావులు నాగరాజు సేవలను కొనియాడారు. అదే విధంగా గంగానదిలో పడి ఘల్లంతైన వారి మృతదేహాన్ని వెతికి తీయుటలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, వారణాసి జిల్లా కలెక్టర్ అందించిన సహాయ సహకారాలను కొనియాడారు. ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించిన మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, ఎం.హరినారాయణన్‌లకు కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వచ్చే ఎన్నికల్లో ముస్లీం జనాబా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలి




**నెల్లూరుటౌన్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలోని స్థానిక పెద్దబజార్ నందు ముస్లీం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ జియా ఉల్ హక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లీం జనాభా దామాషా ప్రకారం రాబో యే ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు కేటాయించాలని, అలా కేటాయించిన పార్టీకి ముస్లీంలు సహకరిస్తాన్నారు. డాక్ట ర్ జాకీర్ హుస్సేన్ రచించిన ముస్లీం డిక్లరేషన్ పుస్తకాన్ని మౌలానా ఇలియా స్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జమీయత్ ఉల్మా, రాష్ట్ర ఉపాధ్యక్షులు మౌలానా ఇలియాస్, పటాన్ బాషా, మౌలానా అబ్దుల్ సలాం, హనీఫ్, అల్లావుద్దీన్, హఫీజ్ రెహమాన్, యూనిస్, ముజాహిద్, సిరాజ్, ఇద్రీస్, షాకీర్, బాసిత్, అల్లాభక్షు, సమీర్, బషీర్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## వాడవాలా వైఎస్ఆర్ వర్ధంతి నిర్వహించండి



**ఉలవపాడు,సెప్టెంబర్1,ప్రభాతవార్త** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో రాజశేఖర్‌రెడ్డి విగ్రహాల వద్ద ఘన నివాళులు అర్పించాలని మండల జెసిఎస్ కన్వీనర్ వెలిచర్ల ధనకోటి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు,సచివాలయ కన్వీనర్లు,గృహ సారధులు,కార్య కర్తలు, వాలంటీర్లు,వైఎస్ఆర్ అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ



**ఉలవపాడు,సెప్టెంబర్1,ప్రభాతవార** మండలంలోని చాగొల్లు సచివాలయ పరిధిలో కొత్త పెన్షన్లు వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ సర్పంచ్ లత చంద్రశేఖర్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చంద్రశేఖర్,కడియాల సుబ్బారావు,గుంతోటి శ్రీను,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో ఆహా క్యాంటీన్ ప్రారంభం




**నెల్లూరుటౌన్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పొదుపు సంఘాలను బలోపేతం చేసే క్రమంలో మహిళా సంఘాల్లోని మహిళా సభ్యులు ఆర్థికంగా ఎదిగేందుకు మెప్మా ఆధ్వర్యంలో నెల్లూరు మద్రాస్ బస్టాండు కూరగాయల మార్కెట్ పక్కన ఏర్పాటు చేసిన ఆహా క్యాంటీన్ శుక్రవారం నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆహా క్యాంటీన్లను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో 38వ డివిజన్ అధ్యక్షులు దాసరి రాజేష్, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివసునీల్‌కుమార్‌రెడ్డి, సీనియర్ నాయకులు సి.హెచ్.హరిబాబుయాదవ్, జిల్లా బీఎస్ఎన్ఎల్ అడ్వైజర్ కమిటీ సభ్యులు వేలూరు శ్రీధర్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి యూత్ నాయకులు ముడియాల రామిరెడ్డి, నెల్లూరు పవన్‌కుమార్‌రెడ్డి, వైసీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ సి.హెచ్.సూరిబాబు, వైసీపీ మహిళా నాయకురాలు ముంగమూరు భార్గవిరెడ్డి, ఎన్.హరితరెడ్డి, ఆహా క్యాంటీన్ నిర్వాహకురాలు బెల్లంకొండ భవాని, చింతల జ్యోతి, జరీనా, మహేంద్ర, శైలు, నారాయణమ్మ, రీనా, సింధు, లావణ్య, సోనియా పాల్గొన్నారు.